180) కేదారగౌళ

ప॥ మీరు సాక్షి మీరు సాక్షి మే మేమీ ననలేము। చేరి చూడరమ్మ వీని చెల్లుబడి యమ్మా ॥

చ॥ పిన్నవాడు నిద్ర వోగ పెనచి కూకటతోడ। పన్ని లేగతోక గూడ బంధించి కట్టి।
వున్నతి దొలగ వాని వొళ్ళెల్లా దోగిపోయ। కన్నెలార యీకృష్ణు గంటిరటరమ్మా ॥

చ॥ లేగల నన్నిటి నేము లేవక తొల్లె విడిచె। మూగి ఆవులుబేయలు మొగిగలయ।
ఆగి పట్ట బోతేను అప్పుడే తాగడె వెట్టి। రాగతనాన నున్నాడు రాచబలువమ్మా ॥

చ॥ వారము సేసేమనుచు వడి నింటివారమెట్లా। కూరలు పాశాలు దొంతిగూడబెట్టితే।
ఆరగించ వేలుపుల అలికి పూసి కుడిపీ। కూరిమి శ్రీవేంకటాద్రిగోవిందుడమ్మా ॥